---

మాను మళ్ళీ చిగురిస్తుంది చేను మళ్ళీ మొలకేస్తుంది

మనిషికి మాత్రం వసంతమన్నది లేదని తొలి రాసినదెవరు అది చేదని వెలివేసిందెవరు చెలి ఓ చెలి

వయసు సొగసు వంతులేసుకొని మనసును కసిగా తరిమినవి

తోడులేని నీ దొర మనసులో వేడి ఊర్పులే ఎగసినవి

చన్నీళ్ళకు ఆరేదా నీలో తాపం ఎన్నాలమ్మా ఎన్నేళ్లమ్మా నీకీ శాపం

మనిషికి మాత్రం వసంతమన్నది లేదని తొలి రాసినదెవరు అది చేదని వెలివేసిందెవరు చెలి ఓ చెలి

అద్దంలో నీ నీడే నిన్ను హేళన చేసింది అందం నేనెందుకు నీకని నిలదీసడిగింది

పురుషుడు కట్టిన  తాళి అతనితో తీసెయ్యాలి అతనికి ముందే పెట్టిన పూలు

ఎందుకు మానాలి ఎందుకు మానాలి

మనిషికి మాత్రం వసంతమన్నది లేదని తొలి రాసినదెవరు అది చేదని వెలివేసిందెవరు చెలి ఓ చెలి

దిన దినాలుగా తీరని కోర్కెలు నర నరాలను నులిమినవి

క్షణ క్షణానికి జారిపోవు ఈ కాలం నిను గని నవ్వినది

ఎందుకు ఎందుకు ఎవరికొరకు నీ ఎడారి యవ్వనము

ఎదురు తిరిగి అనుభవించు నవజీవనము

మాను మళ్ళీ చిగురిస్తుంది చేను మళ్ళీ మొలకేస్తుంది

మనిషికి మాత్రం వసంతమన్నది లేదని తొలి రాసినదెవరు అది చేదని వెలివేసిందెవరు చెలి ఓ చెలి



www.telugulyrics.org